VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 135
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
శుక్రవారం 23 అక్టోబర్ 2026

# చంద్రబాబు నివాసానికి పవన్..

# పరిషత్ పోరుపై కీలక మంతనాలు!

- సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో హుటాహుటిన భేటీ
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వ్యూహంపై ఇరువురు నేతల చర్చ
- కూటమిలో సీట్ల సర్దుబాటు, నామినేషన్లపై కీలక నిర్ణయాలు
- వైసీపీ ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు ఉమ్మడి కార్యాచరణ



**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఊహించని, ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎలాంటి అధికారిక హంగు ఆర్భాటాలు లేకుండా అత్యంత సాధారణ వ్యక్తిలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి చేరుకున్నారు. సైరన్ మోగించే కాన్వాయ్ గానీ, భద్రతా సిబ్బంది గానీ లేకుండా ఆయన నేరుగా సీఎం ఇంటికి వెళ్లడం అందరినీ ఆశ్చర్యపరిచింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన కొన్ని గంటల్లోనే ఈ భేటీ జరగడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేయలేకపోయిన వారికి మరో 48 గంటల సమయం ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) సుప్రీంకోర్టు సూచించడమే ఈ ఆకస్మిక సమావేశానికి ప్రధాన కారణం. ఈ ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రంలో 19 మున్సిపాలిటీలతో పాటు జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై చంద్రబాబు, పవన్ లోతుగా చర్చించారు. న్యాయస్థానం ఆదేశాలను అమలు చేస్తూనే, ఈ పరిణామాన్ని అవకాశంగా తీసుకుని వైసీపీ చేసే రాజకీయ ప్రచారాన్ని ఎలా తిప్పికొట్టాలనే దానిపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో ముఖ్యంగా పరిషత్ ఎన్నికలే ప్రధాన అజెండాగా నిలిచాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి అభ్యర్థుల మధ్య సీట్ల సర్దుబాటు, నామినేషన్ల ప్రక్రియలో అనుసరించాల్సిన వ్యూహాలపై వారు ఒక అవగాహనకు వచ్చారు. గతంలో మున్సిపల్ ఎన్నికల సమయంలో వైసీపీ సృష్టించిన నాటకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి అలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పక్కా ప్రణాళికతో నామినేషన్ల ఘట్టాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించి, గ్రామ స్థాయిలో కూటమి ఓటు బ్యాంకును పటిష్ఠం చేసుకుంటూ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ఉమ్మడి కార్యాచరణను ఖరారు చేశారు. డిప్యూటీ సీఎం హోదాలో ఉన్నప్పటికీ పవన్ కళ్యాణ్ కేవలం పార్టీ పనుల కోసమే ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి వచ్చారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. క్లిష్టమైన రాజకీయ పరిస్థితుల్లో అధికారిక హంగుల కన్నా, పక్కా వ్యూహంతో ముందుకు సాగడమే ముఖ్యమనే బలమైన సందేశాన్ని ఈ చర్య ద్వారా పవన్ తన శ్రేణులకు పంపించారు. ఈ భేటీ ద్వారా పరిషత్ ఎన్నికల్లో వైసీపీ ఎత్తుగడలను సమర్థంగా ఎదుర్కొనేందుకు కూటమి సిద్ధంగా ఉందని చంద్రబాబు, పవన్ స్పష్టం చేశారు. రానున్న 48 గంటల్లో ఎస్ఈసీ తీసుకునే నిర్ణయం, తదుపరి పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకం కానున్నాయి.

## నాలుగు దశాబ్దాల అనుబంధానికి స్వస్తి

- వైయస్ జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన గుండ లక్ష్మీదేవి





**తాడేపల్లి,కలంకౌంటర్ :** తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ సమక్షంలో శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఆమె ముఖ్య అనుచరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గుండ లక్ష్మీదేవి కుటుంబానికి తెలుగుదేశం పార్టీతో దాదాపు 40 ఏళ్ల రాజకీయ అనుబంధం ఉంది. ఆమె భర్త, దివంగత మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. గుండ లక్ష్మీదేవి 2014 ఎన్నికల్లో టీడీపీ తరఫున శ్రీకాకుళం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గుండ లక్ష్మీదేవితో పాటు టీడీపీ నాయకులు ముద్దాడ ప్రవీణ్, జల్లు రాజీవ్, సిమ్మ నర్సింగరావు, పల్లి శ్రీనివాసరావు, కునుకు గోవింద్, సాయికుమార్, గేదెల రాంకుమార్, యాగాటి ప్రసాద్, చిన్నాల ముత్తయి నాయుడు, చెట్టు గోవింద్, గురువు శ్రీనివాస్, రౌతు నాగేశ్వరరావు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# మీ ఆశీర్వాదం కొండంత బలం

- కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా
- ప్రచారం లో మంత్రి కొల్లు, ఎంపీ వల్లభనేని











**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నేను మీ ముందుకు ఒక అభ్యర్థిగా మాత్రమే రాలేదు... మీ కుటుంబంలో ఒకరిగా, మీ ఇంటి బిడ్డగా వచ్చానని కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా విజ్ఞప్తి చేసారు. గురువారం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, డి సి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ,పార్టీ నాయకులతో కలిసి నగరంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ ఆదరణ నా బాధ్యతను పెంచుతుందని మీ సమస్యలు నా ప్రాధాన్యత అవుతాయని అన్నారు. మచిలీపట్నం మన నగరం... మనందరి నగరం! ఈ నగరం అభివృద్ధి చెందాలి. ప్రతి డివిజన్ లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి. ప్రజలకు అవసరమైన సేవలు మరింత మెరుగు పరుస్తానని అన్నారు. మేయర్ పదవి అంటే అధికారం కాదు... ప్రజలకు సేవ చేసే బాధ్యత అని అభిప్రాయం వ్యక్తం చేసారు.నగరం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా సైకిల్ గుర్తుకు ఓటు వేసి మద్దతుగా నిలవాలని కోరారు. మీరు నాపై చూపించే ప్రేమను, నమ్మకాన్ని

4 లో

## వైఎస్సార్‌సీపీలో చేరిన జగ్గంపేట నేత పాఠంశెట్టి సూర్యచంద్ర దంపతులు





**తాడేపల్లి,కలంకౌంటర్ :** వైయస్ జగన్ సమక్షంలో పార్టీలో చేరిన సూర్యచంద్ర, శ్రీదేవి, ముఖ్య అనుచరులు తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ సమక్షంలో కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన పాఠంశెట్టి సూర్యచంద్ర, ఆయన సతీమణి శ్రీదేవి, ముఖ్య అనుచరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జగ్గంపేట నియోజకవర్గ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పాఠంశెట్టి సూర్యచంద్ర మూడుసార్లు బూరుగుపూడి గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిగా, 2024 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా జగ్గంపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసి గణనీయదమైన ఓట్లు సాధించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ తోట నరసింహంతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ 1 తండా మస్తాన్ జానీ నామినేషన్



**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీటీసీ నామినేషన్లు దాఖలు చేశారు. కారంపూడి ఎంపీటీసీ 1 గా తండా మస్తాన్ జానీ టిడిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

## బంటుమిల్లి మండల పరిషత్ కు వైసిపి అధ్యక్ష అభ్యర్థిని పాపాన్ని శ్రీ లక్ష్మీ నామినేషన్



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి మండల పరిషత్ ఎన్నికల్లో వైసిపి పార్టీ నుండి అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న కంచడంఎంపీటీసీగా పాపానీ శ్రీలక్ష్మి అట్టహాసంగా నామినేషన్ గురువారం దాఖలు చేశారు. కంచడం మాజీ సర్పంచ్ వైసిపి నాయకులు బండారు చంద్రశేఖర్ కు సోదరి అయిన శ్రీ లక్ష్మి ఎంపీపీ అభ్యర్థిగా వైసిపి నుండి పోటీలో ఉన్నారు. శ్రీ లక్ష్మి నామినేషన్ కు వైసిపి రాష్ట్ర నాయకులు తిరుమల శ్రీనివాసరావు బంటుమిల్లి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోర్ర రమేష్, మరియు వైసీపీ శ్రేణులు భరిగ తరలివచ్చారు.

## కొమరోలు మండల తాటిచెర్ల ఎంపిటిసి అభ్యర్థిగా బోనేని వెంకట రమణమ్మ నామినేషన్..



**గిద్దలూరు,కలంకౌంటర్ :** గిద్దలూరు నియోజకవర్గంలో కొమరోలు మండలం తాటిచెర్ల ఎంపీటీసీ బరిలో టీడీపీ అభ్యర్థిగా బోనేని రమణమ్మ తాటిచెర్ల ఎంపీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా బోనేని రమణమ్మ నామినేషన్ సమర్పించారు. గురువారం టిడిపి నాయకులు, అభిమానులు వెంటరాగా కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి ఆమె నామినేషన్ పత్రాలను అందజేశారు. కొమరోలు మండలంలో టిడిపి మెజారిటీ ఎంపిటిసి లు గెలుపొందితే ఎంపిపిగా బోనేని రమణమ్మ ఎంపిపి గా ఎన్నికయ్యే అవకాశం ఉంది.. ఈ కార్యక్రమంలో పందనబోయిన భూపాల్, బోనేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా పార్టీ నాయకులు, స్థానిక రాజకీయ వర్గాల్లో ఎన్నికల సందడి నెలకొంది.

## కందుకూరు జడ్పిటిసి టిడిపి అభ్యర్థిగా రెబ్బవరపు నామినేషన్ దాఖల



**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరు జడ్పీటీసీ అభ్యర్థిగా కొండికందుకూరు గ్రామానికి చెందిన రెబ్బవరపు మాల్యాద్రి గురువారం ఒంగోలు లో నామినేషన్ వేశారు. మాల్యాద్రి వెంట తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జీవీఎంసీపై కూటమి జెండా ఎగురవేయాలి

### –మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం ప్రతి అభ్యర్థి కష్టపడి పని చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం విశాఖ డాల్ఫిన్ హోటల్ లో జీవీఎంసీ కూటమి కార్పొరేట్ అభ్యర్థులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరు, ప్రజలతో మమేకమవడం వంటి అంశాలపై అభ్యర్థులకు మంత్రి పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. టిక్కెట్లు ఆశించి పొందలేని వారిని సమన్వయంతో కలుపుకొని పనిచేయాలన్నారు. వైసీపీ అభ్యర్థుల కంటే కూటమి అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తూ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. కూటమి రెండున్నరేళ్ల పాలనలోనే విశాఖ నగరానికి పెద్ద ఎత్తున కంపెనీలు, పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. వైసీపీ హయాంలో విశాఖ నగరంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, కూటమి పాలనలో నగరంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రజలంతా కూటమి పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు.. ఈ సమావేశంలో ఎంపీ శ్రీ భరత్ , ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షులు చోడే పట్టాభిరామ్ , జీవీఎంసీ ఎన్నికల పరిశీలకులు ఎంఎ షరీఫ్, కూటమి మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## వివి పాలెం జడ్పిటిసి టిడిపి అభ్యర్థి గా కోరుకొండ అంజిబాబు నామినేషన్ దాఖల



**కందుకూరు,కలంకౌంటర్ :** వలేటివారిపాలెం జడ్పీటీసీ అభ్యర్థిగా.... బడేవారిపాలెం గ్రామానికి చెందిన కోరుకొండ అంజిబాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అంజి బాబు నామినేషన్ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## మొగిలిచర్లలో తెలుగుదేశం జోరు

### --ఇంటూరి సమక్షంలో 14 కుటుంబాలు టిడిపిలోకి..



**కందుకూరు,కలంకౌంటర్ :** లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామంలో రాజకీయ సమీకరణాలు తెలుగుదేశం పార్టీకి పూర్తి అనుకూలంగా మారాయి. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రాజకీయ ఎత్తులకు, వైసిపి విలవిలలాడుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ, గ్రామంలోని మెజారిటీ వర్గాలు, కార్యకర్తలు తెలుగుదేశం వైపు నడుస్తున్నాయి. ఇప్పటికే 60 కుటుంబాల వారు ఎమ్మెల్యే నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు.కాగా గురువారం మొగిలిచర్ల గ్రామానికి చెందిన మరో 14 కుటుంబాలు పసుపు కండువాలు కప్పుకున్నాయి. ఎమ్మెల్యే వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.చీమలదిన్నె నారాయణ, నూగుల మాల్యాద్రి, కేతినేని రత్తయ్య, పడిదపు వెంకటేశ్వర్లు, చీమలదిన్నె ఎరుకలయ్య, పడిదపు శ్రీనివాసరావు, మావుటూరి బ్రహ్మయ్య, బండి వేణు, చీమలదిన్నె నాగేంద్రబాబు, చీమలదిన్నె మాధవ, యనదాసరి సుధాకర్, చీమలదిన్నె కొండయ్య, పిచ్చపాటి బాలకొండారెడ్డి, పల్లాల బాలచెన్నయ్య కుటుంబాల వారు టిడిపిలో చేరారు.జడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

## ఎన్నికలలో అక్రమాలపై వైఎస్సార్ సీపీ నాయకుల నిరసన..

- రోడ్డుపై బైఠాయించిన మార్కాపురం ఇన్చార్జి అన్నా రాంబాబు...
- గృహనిర్బంధంలో గిద్దలూరు వైఎస్సార్ సీపీ ఇన్చార్జి నాగార్జున రెడ్డి...



**మార్కాపురం,కలంకౌంటర్ :** ప్రస్తుతం జరుగుతున్న స్థానిక ఎన్నికలలో అధికార తెలుగుదేశం పార్టీకి ఎన్నికల అధికారులు పోలీసులు తొత్తులుగా మారారని, రాజ్యాంగాన్ని ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వైఎస్ఆర్ సీపీ నాయకులు విమర్శించారు. మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇన్చార్జి అన్నా రాంబాబు గురువారం మార్కాపురం పట్టణంలో నడిరోడ్డుపై బైఠాయించారు. గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కేపీ నాగార్జున రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. గిద్దలూరు మండలం తిమ్మాపురం ఎంపిటిసిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లిన అభ్యర్థులు ఎన్నికల అధికారులకు ఇస్తుండగా వారి చేతులలో నుండి లాక్కుని చించి వేసిన వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. ప్రజాస్వామ్యయుతంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే విధంగా ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## మార్కాపురం టిడిపి ఛైర్మన్ అభ్యర్థి వక్కలగడ్డ మల్లికార్జున రోడ్ షో.....



**మార్కాపురం,కలంకౌంటర్ :** మార్కాపురం జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి వక్కలగడ్డ మల్లికార్జున భారీ రోడ్ షో నిర్వహించారు. మార్కాపురం పట్టణంలోని పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించి తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సప్తగిరి లాడ్జి కేంద్రంలో ఓటర్లను ఉద్దేశించి ప్రసంగించారు. మార్కాపురం పట్టణంలో అభివృద్ధికి ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రస్తుతం దేశంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని, స్థానిక సంస్థలలో టిడిపి అభ్యర్థులకు ఓటు వేయడం ద్వారా అవుతుందని అభివృద్ధి వేగవంతం అవుతుంది అన్నారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కేంద్రం అభివృద్ధి జరగాలంటే టిడిపికే సాధ్యమని అన్నారు. పట్టణంలో రోడ్లు మౌలిక సదుపాయాలు, విద్య ఉపాధి సంక్షేమం అమలు జరగాలంటే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు

## ఎంపీపీగా ఆవుల రామకృష్ణ, జడ్పీటీసీగా ఉప్పాల మాలశ్రీ





**కావలి,కలంకౌంటర్ :** స్థానిక సంస్థల పదవుల్లో వెనుకబడిన వర్గాలకు (బీసీ) అగ్రతాంబూలం ఇస్తూ కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. కావలి రూరల్ మండల పరిషత్ (ఎంపీపీ) అభ్యర్థిగా మత్స్యకార వర్గానికి చెందిన ఆవుల రామకృష్ణను, జడ్పీటీసీ అభ్యర్థిగా గౌడ సామాజిక వర్గానికి చెందిన ఉప్పాల మాలశ్రీని ఎమ్మెల్యే అధికారికంగా ప్రకటించారు.

## వైసీపీ మేయర్ అభ్యర్థి విస్తృత ప్రచారం





**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు వైసీపీ మేయర్ అభ్యర్థి తాటికొండ శ్రీదేవి గురువారం మాజీ మంత్రి అంబటి రాంబాబు తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.





# గిద్దలూరు మున్సిపల్ ఎన్నికలలో కొలిక్కిరాని కూటమి పొత్తులు...

- ఇండిపెండెంట్ అభ్యర్థి సాయిప్రతాప్ రెడ్డికి మద్దతుగా కౌన్సిలర్ అభ్యర్థుల ప్రచారం..
- బిజెపి అభ్యర్థి డాక్టర్ నారాయణ వైఎస్సార్ సీపీ కోవర్ట్ అంటూ విమర్శలు..





ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తో చర్చలు జరుగుతున్న బిజెపి నాయకులు...

**గిద్దలూరు,కలంకౌంటర్ :** గిద్దలూరు మున్సిపల్ ఎన్నికలలో కూటమి పొత్తుల మధ్య సందిగ్ధత కొనసాగుతుంది. టిడిపి నాయకులు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తాను కూటమి ధర్మానికి భద్దుడనై ఉంటానని , కూటమి అభ్యర్థి డా జెవి నారాయణ గెలుపు కోసం కృషి చేస్తానని స్పష్టం చేస్తూనే ఉన్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారావు పలువురు బిజెపి నాయకులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డితో సంప్రదింపులు జరిపారు . ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి బుధవారం వారం తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా వేసిన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. బిజెపి అభ్యర్థి డాక్టర్ నారాయణ వైఎస్సార్ సీపీ ఛైర్మన్ అభ్యర్థి నర్సింహారెడ్డికి కోవర్ట్ అని, కనీస బలం లేకపోయినా వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలుపుకోసం ఎన్నికల బరిలో నిలిచాని తీవ్ర విమర్శలు చేస్తున్నారు. గురువారం పట్టణంలో టిడిపి కౌన్సిలర్ ల ప్రచారంలో పలుచోట్ల ఇండిపెండెంట్ ఛైర్మన్ అభ్యర్థి సాయి ప్రతాప్ రెడ్డికి ఓటెయ్యాలను కోరారు. బిజెపి అభ్యర్థి డాక్టర్ జెవి నారాయణ సైతం గురువారం నిర్వహించిన ప్రచారంలో స్థానిక కౌన్సిలర్ అభ్యర్థులు లేకుండానే ప్రచారం మొదలుపెట్టారు. దీంతో గిద్దలూరు మున్సిపాలిటీ ఛైర్మన్ ఎన్నికలో త్రిముఖ పోటీ అనివార్యమైంది.

**గిద్దలూరు శాసన సభ్యులను కలిసిన మున్సిపల్ ఛైర్ పర్సన్ NDA కూటమి అభ్యరి డా.జె.వి.నారాయణ:** గిద్దలూరు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా NDA కూటమి అభ్యర్థిగా బీజేపీ నాయకుడు డా.జె.వి.నారాయణ ని ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా నామినేషన్ వ్యవహారాలకు సంబంధించి పూర్తి ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు స్థానిక సంస్థల ఎన్నికల కో ఆర్డినేటర్ నాబోతు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో కూటమి ధర్మంలో భాగంగా NDA మిత్ర పక్ష తెలుగుదేశం పార్టీ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ని మరియు తెలుగుదేశం నాయకులైన ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా దుశ్శాలువాతో సత్కరించడం జరిగింది. , బీజేపీ నాయకులు ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి రాబోయే ఎన్నికల కార్యాచరణ NDA కూటమి పార్టీల నాయకులు కార్యకర్తల మధ్య సమన్వయం, ఎన్నికల కార్యాచరణ, ప్రచార ప్రణాళిక సన్నాహక అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పూర్తి సమన్వయంతో కూటమి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని, సమన్వయంతో కలిసి పని చేద్దామని, ఉమ్మడి కార్యాచరణకు రూపకల్పన చేసి క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేద్దామని అన్నారు. తెలుగుదేశం నాయకులు, కృష్ణ కిషోర్ రెడ్డి ని కల్సి సత్కరించి ధన్యవాదాలు తెలియ చేశారు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు బిట్రా శివ నారాయణ, మార్కాపురం జిల్లా ఇంచార్జి కొక్కెర శ్రీనివాస్ యాదవ్, మీడియా ప్రతినిధి ఏలూరు రామచంద్ర రెడ్డి, స్థానిక బి ఎల్ ఏ 1 ఆకుల చిన్న నాగేశ్వరుడు,మైనారిటీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖాదర్ భాష తదితరులు ఉన్నారు

# ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి - జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్







**విజయనగరం,కలంకౌంటర్ :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో మహేంద్ర ఆసుపత్రి మరియు తిరుమల - మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం, రెడ్ క్రాస్ సంయుక్తంగా వైద్య శిబిరాన్ని నిర్వహించి, పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించామని జిల్లా ఎస్పీ లిఎ.ఆర్ దామెదర్ తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో మహేంద్ర ఆసుపత్రి వైద్యులు డా.మహేంద్రగిరి, గైనకాలజిష్టు డా.ప్రశాంతి, తిరుమల మెడికవర్ వైద్యులు జనరల్ మెడిషన్ డా.శ్రవణ్, డా. వంశీ, పుష్పగిరి ఆసుపత్రి వైద్యులు డా, భీంశంకర్, రెడ్ క్రాస్ పిఆర్వో ఎం.రాము, మహేంద్ర ఆసుపత్రి ఏఓ డి.పైడినాయుడు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని, వైద్య సేలందించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ కిరణ్ కుమార్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, శ్రీనివాసరావు,పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిద్దలూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కమలం గుర్తుకు ఓటు వేయాలి

-బిజెపి ఛైర్మన్ అభ్యర్థి డాక్టర్ నారాయణ.





కమలం గుర్తుకు ఓటెయ్యాలని వృద్దురాలికి వినతి..

**గిద్దలూరు,కలంకౌంటర్ :** గిద్దలూరు పట్టణంలో అభివృద్ధి కోసం కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపియాలంటూ బిజెపి అభ్యర్థి డాక్టర్ జెవి నారాయణ పట్టణ ఓటర్లను కోరారు. గురువారం పట్టణంలో మహాత్మా గాంధీ సెంటర్ బ్రిటన్ స్ట్రీట్ శ్రీనివాస థియేటర్ రోడ్డు ఐదవ వార్డ్ ప్రాంతాలలో బిజెపి శ్రేణులు వెంటరాగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గిద్దలూరు పట్టణంలో పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం హడ్కో ఇండ్లు, మంచినీటి పథకాలు చెరువు వ్యాపారులకు హామీలేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. గిద్దలూరు పట్టణంలో రోడ్లు మౌలిక సదుపాయాల అభివృద్ధికి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో డాక్టర్ జెవి నారాయణతో పాటు జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారావు, జెవి శ్వేత, నున్నా వీరు చక్రం స్థానిక నాయకులు పాల్గొన్నారు.
కమలం గుర్తుకు ఓటెయ్యాలని వృద్దురాలికి వినతి..

# 9వ వార్డు టిడిపి అభ్యర్థి ఎలిశెట్టి రవణమ్మ ప్రచారం..



**గిద్దలూరు,కలంకౌంటర్ :** గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డు నుంచి టిడిపి అభ్యర్థి ఎలిశెట్టి రవణమ్మ ఆమె భర్త ఎలిశెట్టి వెంకటప్ప ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ కూటమి బలపరిచిన తనకు ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తిచేశారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పూల పద్మనాభం, లక్ష్మీరంగయ్య,దొరబోయినశీను,పరమేష్,పందిళ్ళ పల్లె వెంకటేశ్వర్లు,మధు కొప్పు కార్తీక్, పూల పెద్దక్క, ఎలిశెట్టి సుజాత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దోర్నాల జెడ్పీటిసి అభ్యర్థిగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి...



**దోర్నాల,కలంకౌంటర్ :** మార్కాపురం జిల్లా దోర్నాల మండలం జెడ్పీటీసీ అభ్యర్థిగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ రాష్ట్ర పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కూటమి తరఫున బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి బిజెపి రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొట్ట మొదటి మార్కాపురం జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి కూటమి పొత్తులలో బిజెపి దక్కితే డాక్టర్ ఏలూరి మార్కాపురం జిల్లా పరిషత్ ఛైర్మన్ అయ్యే అవకాశం ఉంది...

# హామీల అమలే లక్ష్యం.. సంక్షేమమే ధ్యేయం - ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి,కలంకౌంటర్ :** ఎన్నికల్లో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 'చెప్పాం.. చేస్తున్నాం' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను పార్టీ శ్రేణులతో కలిసి ఆమె ఆవిష్కరించారు.

# వైసీపీ ఛైర్మన్ అభ్యర్థి చింతకాయల అనిత విస్తృత ప్రచారం

- ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్





**నర్సీపట్నం,కలంకౌంటర్ :** నర్సీపట్నం మున్సిపల్ ఛైర్ పర్సన్ పదవికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న చింతకాయల అనిత గురువారం 34, 35, 36 వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థులు యాకా రమణమ్మ, కొణతాల వరలక్ష్మి, దేవత అరుణలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పాల్గొన్నారు. స్థానిక ప్రజల నుంచి ప్రచారంలో ఆమెకు విశేష స్పందన లభించింది. మహిళలు మంగళ హారతులతో చింతకాయల అనితను ఆశీం-ర్వదించారు. అనిత ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను పలకరించారు. తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఆమె కోరారు. ఈ సందర్భంగా చింతకాయల అనిత మీడియాతో మాట్లాడుతూ, గతంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ గా పనిచేసిన పాలన అనుభవం తనకు ఉందన్నారు. మరొకసారి అవకాశం ఇస్తే పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# వైసీపీ అభ్యర్థి ప్రచారం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక 47 వ డివిజన్ లో వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఎస్ ఎన్ గుప్తా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిత్యం మీకు అందుబాటులో ఉంటానని ఒక్క అవకాశం ఇచ్చి ఆధరించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.

# వైసీపీ అభ్యర్థి గడప గడప కు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక 17 వ డివిజన్ వైసీపీ అభ్యర్థి ఉడత్తు సాయి కిరణ్ ఎన్నికల ప్రచారం లో భాగంగా గడప గడప కు వెళ్లి ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కూటమి అభ్యర్థి ప్రచారం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం 31వ. డివిజన్ టిడిపి, జనసేన బలపరిచిన కూటమి అభ్యర్థిగా పంతం వెంకట గజేంద్ర రావు సతీమణి పంతం వెంకట మహాలక్ష్మి ప్రచారం సర్కిల్ పేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ముడా ఛైర్మన్ మట్టా ప్రసాద్, బిజెపి నాయకులు సోడిశెట్టి బాలాజీ,రాము,తోట రంగనాథ్,చలమల శెట్టి రామకృష్ణ,వేములపల్లి వెంకటరమణ, నల్లగోపుల అమ్మాజీ, పద్మజ, పంతం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం లో కొల్లు, వల్లభనేని , కొనకళ్ళ







**మచిలీపట్నం,కలంకౌంటర్** : నగరంలోని 1, 2, 3 డివిజన్లలో కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా , 1వ డివిజన్ అభ్యర్థి వంపుగడల చరణ్ , 2వ డివిజన్ అభ్యర్థి ఈవన మణిబాబు , 3వ డివిజన్ అభ్యర్థి శొంటి కృష్ణ ప్రసాద్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు , రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, డి సి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.











# మీ ఆశీర్వాదం కొండంత బలం

- కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా
- ప్రచారం లో మంత్రి కొల్లు, ఎంపీ వల్లభనేని







(మొదటి పేజీ తరువాయి)

నేను ఒక బాధ్యతగా భావిస్తాను. మీ సమస్యలను వినడం, మీ అవసరాలను గుర్తించడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారానికి కృషి చేయడం నా కర్తవ్యంగా భావిస్తానన్నారు. ప్రజల మాటకు విలువనిచ్చే సుపరిపాలన కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అని కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా అన్నారు.

**కూటమి మేయర్ అభ్యర్థిని అబ్దుల్ అబిదాకు ఘన స్వాగతం**

నగర పాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థులు దూకుడు పెంచారు. ప్రచారంలో భాగంగా పలు డివిజన్ల లో కూటమి శ్రేణులు విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించాయి. డాక్టర్ హసీం బేగ్ సతీమణి, కూటమి మేయర్ అభ్యర్థిని అబ్దుల్ అబిదా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచారంలో అడుగడుగునా ప్రజలు పూలవర్షం కురిపిస్తూ అఖండ నీరాజనాలు పలికారు. ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. స్థానికులు తమ ప్రాంతాల్లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను అభ్యర్థిని దృష్టికి తీసుకువచ్చారు.





**స్థానిక 55 వ డివిజన్ లో కూటమి కార్పొరేటర్ అభ్యర్థి పి వి గాయత్రి ప్రచారం చేస్తున్న దృశ్యం..**

-మచిలీపట్నం,కలంకౌంటర్ :

OWNER, PUBLISHER AND EDITOR BY : CH.VASAVIDEVI, PRINTED AT : SANAM VENKATA RAJASEKAR ARUNODAYA NOTE BOOK MANUFACTURERS PVT LMT, 33-5-9, 3RD FLOOR, PAPAIAH STREET, SEETHARAMPURAM, VIJAYAWADA, KRISHNA , AP - 520002. PRGI NO. APTEL/2016/69464. CELL 9346935672.